విశాలాంధ్ర

కథానికలు

ఇళ్లు గలవాళ్లు

మోహన కుటుంబరావు

"గ్లాసు సేపటినుంచి చుట్ట నోట్లో పెట్టుకోబోతున్నా అగ్గిపెట్టె తీసుకు రావాయె. ఛీ! ఛీ! చెప్పినపని ముందు చెయ్యవే అని లక్షసార్లు చెప్పేను. ఆ మంటట్లో నిప్పన్నా యిట్లాగ లెయి"

"అలా గొంతుంచుకు అరుస్తారేం, నేనేమన్నా పూరకనే కూర్చున్నానా పిలవంగానే హాజరయేందుకు. అవతల పిల్లలు కాఫీలోసం నన్నునిలోచిన్యారయిరి, మూర్చోచిన్యారయిరి. వాళ్ళకు కాఫీయిచ్చి రానేవస్తుంటిని. ఈలోపలే యిల్లెగిరిపోయేటట్లు కేకలు." అంది పార్వతమ్మ భర్తపట్ల కాఫీ అందించుతూ...

"ఇంతకీ నిప్పు తీసుకురాలేదన్న మాట. ఛేఛ! మనిషివంటే నువ్వేనే" అన్నాడు రాఘవరావు గారు కోపంతో తలను ఒక ప్రక్కకు త్రిప్పి.

"పొద్దస్తమానం నిప్పు, అగ్గిపెట్టె అని కూర్చోకపోతే వైభవచుట్ట మాను కోరాదు. నోటినిండా కంపేగా" అంది ముఖం చిట్లించి.

"అరవైయ్యోపడి ప్రవేశించి వాల్గు నెలలయినా చుట్ట మానలేకపోయాను. ఆపలు ఆ ఆలోచనే నాకు కలగలేదు. ఇదా నీ సహాయములో మాన్పిస్తా వేమోలే. జాదేముంది అంతా అయిపోయిందిగా"

"కాపరానికి వచ్చిన కొత్తలోనే ఈ అలవాటు మాన్పలేకపోయాను. ఇప్పుడు మాన్పగలవా! మనస్సులోంచి పుట్టుకురావాలిగాని మనుష్యులు చెబితే వస్తుందా? అయ్యో! ఇది చెడలవాటే, మానెయ్యాలనే జ్ఞానం కాల్చేవాడికి వుండాలిగాని నా బోటిదాని మాట లెక్కాడుమా."

"అలా కూలుడతావేమే! నిప్పతీసుకు రమ్మంటూంటే నేను చెప్పిన పంకతే గుర్తులేదన్న మాట. వయస్సులో ఆరేళ్ళు - తక్కువయినా నాకన్నా ముందే ముసిల్దానివై పోయావేమే!"

"అబ్బబ్బ! వైభవ చుట్టలు చస్తున్నా మండీ! ఓసే సుశీలా! కాస్త ఆ కుంపట్లో నిప్పు, గరటతో తీసుకు రామ్మా! కాగడా వెలిగిస్తారట" అని కేకేసింది.

"చుట్టంటే నీ కెంత ఎగతాళిగా వుంటే" అన్నాడు రాఘవరావుగారు భార్యవంక చూస్తూ.

"కాకపోతే ఏమిటిమరి - వైభవ చుట్టలు. యిల్లంతా వళ్ళంతా ఒకటే వాసన. అసహ్యంగా! పోనీ ఆగవర్ణ మైనా చుట్టలమీద నిషేధం పెట్టి పెట్టినా బాగుండేది. నలభైఏళ్ళు కాపరంచేసి మీకుచుట్ట మాన్పలేకపోయాను. ఎందుకు బాబూ" అంది పార్వతమ్మ భర్తవంక చూస్తూ.

"అదిసి తెలివితక్కువ" అన్నాడు. రాఘవరావుగారు భార్యవైపు తిరిగి.

"ఆ! అలాగేవుంది చూస్తే."

సుశీల నిప్పు తీసుకు వచ్చింది. రాఘవరావుగారు చుట్ట ముట్టిస్తూ బాగా పదునుల్తుంటే సుశీల ప్రక్కనే నిల్చొని చూస్తోంది.

"నువ్వుకూడా ఆమాయదారి పొగని బాగా పీల్చుమ్మా" అంది తూరుగు సుశీల వైపు తిరిగి

రాఘవరావుగారు భార్యవంక ఓరగా చూచి మళ్ళీ చుట్ట ముట్టించడంలో నిమగ్నులయ్యారు.

"అది పరేగాని, ఇందాక అబ్బాయి మీతో మాట్లాడు తున్నట్లున్నారు" అంది భర్తవైపు తిరిగి.

"ఆ! మొన్న అడ్డా ఆడ్వాన్సుగా యిచ్చి వెళ్ళేరే, శంకరరావుగారు, వాళ్ళ ఆఫీసు ఫ్యూస్." అన్నాడు నోట్లోనుంచి చుట్టతీసి.

"వాళ్ళిద్దరు ప్రవేశిస్తారట"

"ఆ విషయం చెప్పడానికే వచ్చారు. మొన్న 20 వ తారీఖున మన యింటి కొద్దారుని సామాను అది సద్దుతుంటే వాళ్ళ మామగారు పోయినట్లు కబురొచ్చిందిట. అక్కడకు వెళ్ళొచ్చిన తరువాత మనింటికి వద్దామని సామాను అది బళ్ళమీద ఎక్కించే సరికి శంకరరావుగారి చుంటివాడికి ప్రాణంమీదకు వచ్చిందట. మనింట్లో అద్దెకు ప్రవేశిద్దామంటే అన్నీ అశకునాలాగావున్నాయి. ఎందుకైనా మంచిదని యింకో యిల్లు చూచుకుంటారట మొన్న ఆదివారం అడ్వాన్సుగా యిచ్చిన నూట ఏభై రూపాయలుపంపమని కబురంపేడు" అన్నాడు.

"సరిసరే! ఇదా!- వాడు గంట నుంచి చెప్పే సాద. బాగా గోవుంది. వాళ్ళవాళ్ళకు ఏంరోగాలున్నాయో! ఎందుకు చచ్చారో! మధ్య మనిల్లే చేశింది. మనిల్లుమీదపడి ఏడవడం దేనికి బంగారమంటి యిల్లు"

"సరే! పోనిద్దు, వాళ్ళకు సరిపడ లేదన్నారు. వాళ్ళ డబ్బు వాళ్ళకిస్తే పోయె ఏం? మనింటికి అద్దెలకు రాక పోతారంటావా? అద్దెకిస్తామని తెలియాలే గాని లేపిపాటికి మనింటి చుట్టూరా కాళ్ళు బలపాలుకట్టేటట్లు తిరగరూ?"

సరే! ఇల్లన్న తర్వాత అద్దెకు రాకుండా వుంటారా? కాకపోతే ఆయనంటే ఇంజనీరాయె. అందువల్లే అదివరకల్లా ఏభైరూపాయలిచ్చే భాగానికి 75 రూపాయలిస్తా నన్నాను. రెండు నెలల అద్దెఅడ్వాన్సు యిచ్చాను. ఆయనుంటే మనింట్లో ఎప్పుడన్నా డబ్బవసరం ముంచే ఆయకుంటారని అంతకన్నా ఏముంది."

"నేను అదే అనుకున్నాను. కాని వారికిష్టంలేనప్పుడు మనమేం చేస్తాం చెప్పు..."

"....."

"కాని!...ఏది ఎట్లా జరుగాలని వుంటే అట్లా జరుగుతుంది. అదిసరేగాని మొన్న నీకిచ్చిన నూటేభై ఇట్లాఇళ్ళ. ఆయనకిచ్చేస్తాను. ఆయనను యిప్పుడు రమ్మని కబురంపాను" అన్నాడు.

"ఆ డబ్బింకా నా దగ్గర ఇంకెక్కడ దండీ! అప్పుడే అయిపోతే!"

"దేంకి ఖర్చుపెట్టేవు" అన్నాడు ఆతురతగా.

"ఆషాడమాసం ఆషాడపట్టీ పంపకపోతే వియ్యంకుడు ఏమనుకుంటాడు చెప్పండి. మన స్థితి అవస్థలు, ఇబ్బందులు ఎప్పుడు వుండేవే. అవస్థలకోసం అప్పట్లు, ముచ్చట్లు ఆరుతియ్యా, మళ్ళా రమ్మంటే వస్తారూ? మిమ్మల్నడిగితే ఎలాగూ వొద్దంటారని నిన్న మధ్యాహ్నం మీరు సినిమాకు వెళ్ళేప్పుడు ఆషాడపట్టీ సామానంతా తీసుకువచ్చాను. అదేం చిన్నగదిలో వుంది చూడండి" అంది.

"చంపవే! ఇప్పుడు ఆయనగారు వచ్చివాడబ్బు అడిగితే ఏం సమాధానం చెప్పను. గట్టిచిక్కు తెచ్చి పెట్టేవే. మనకి డబ్బుచ్చేవిధానం తక్కువాయి ఖర్చులు రెట్టింపు పెడుతుంటే ఎట్లా ఏడుస్తుందా సంసారం."

"నేను అదే ఆలోచిస్తున్నా"

"ఆ! ఏమిట నీ మొఖం ఆలోచన ముందువెనకా చూచుకోనక్కరలేదా? ఏదో ఒకపనిచేస్తావు కరుమీరికి తెచ్చిపెడ్తావు. ఇప్పుడా పెద్దరుపిక ఏమని సమాధానం చెప్పను. ఇప్పట్లో చుట్టి చేతికి డబ్బొచ్చే మార్గం లేదాయె"

రాఘవరావుగారు గడ్డం క్రింద చెయ్యిపెట్టి చుట్టపొగ వొదుల్తూ అలోచించసాగేరు. పార్వతమ్మగారుకూడా ఆలోచనలో పడ్డది

శంకరరావుగారు వీధి తలుపు దగ్గరకు వేసి లోపలికి రావడాన్ని చూచి పార్వతమ్మగారు లోపలి గదిలోకి వెళ్ళింది. రాఘవరావుగారు చుట్ట నోట్లోనుంచి తీసి ప్రక్కకెళ్ళి పుమ్మేసి వచ్చి శంకరరావుగారికి కుర్చీ చూపించి తను వుడత కుర్చీలో కూలబడబోయే సరికి లోపలినుంచి భార్య పిలుపు విన బడ్డది "యిప్పుడే వస్తానని" శంకర్రావుగారితో చెప్పి లోపలకు వెళ్ళేను.

లోపల రాఘవరావుగారు పార్వతమ్మగారు ఏదో గుడగుడ లాడుకుంటుంటే, శంకరరావు బల్లమీద పత్రికను తీసుకుని చూడ నారంభించాడు.

కొంతసేపైన తరువాత రాఘవరావుగారు బయటికి వచ్చి పుమ్మేసి కుర్చీలో కూలబడ్డాడు. మెల్లగా సంభాషణ ప్రారంభించాడు.

"ఏమిటండీ విశేషాలు"

"ఆ! ఏముంది. అంతా ఆంధ్ర రాష్ట్ర బిల్లును గురించే" అన్నాడు శంకరరావు పెదని విరస్తూ.

"ఇంతకీ మన ఆస్తి అప్పుల విషయం ఏమైనా తేలినట్లు వ్రాశారా?"

"అం తేలిపోతోంది. ఏడుకొండల చిల్లు మనకు వచ్చిపడ్డది"

శంకరరావు అయనగారి మాటకు అడ్డొచ్చి.

"అదిసరేగాని రాఘవరావుగారూ! ఇందాక మా ఫ్యూస్‌కి డబ్బిచ్చి పంపమని మీకు కబురంపితే నన్ను రమ్మన్నారట. మొన్న అడ్వాన్సుగా యిచ్చిన 150 యిచ్చేశారంటే నేను వెళ్తాను. ఆఫీసుపని బోలెడుంది. ఈ విషయాలన్ని ఇంకోసారి తాపీగా నూట్లాడుకుందాం" అన్నాడు శంకరరావు.

"ఇదుగో! శంకరంగారు, నేనొక్క మాట చెబుతాను. వింటారూ....." అన్నాడు. అసంపూర్తిగా.

"చెప్పండి....." అన్నాడు శంకర్రావు.

"భగవంతుడు ప్రాణులందరికి ఒక్కసారే ఆయుద్దాయం రాశివెడ్తాడు అంతేగాని యిల్లు మంచిది గాకపోతే ప్రాణాలు పోతాయంటారా? మీ బోటి చక్కవుకున్న వారుకూడా యిలా మూఢనమ్మకాలు పెట్టుకుంటే ఇహ తక్కిన వారి సంగతేమిటి చెప్పండి."

"నాకీ నమ్మకాలు లేవండీ. నాకు ఈ యింట్లో ప్రవేశించాలవేవుంది. కాని మా ఆడవాళ్ళకు ఈ యింట్లో ప్రవేశించడం సుతారం యిష్టంలేదు. పొద్దస్తమానం యింట్లోవుండేది ఆడవాళ్ళేగదా. మన మేమంటి ఆఫీసుకు వెళ్తుటాం; వస్తుంటాం. అటువంటప్పుడు వారిష్ట ప్రకారం చేయాలంటారా అక్కరలేదంటారా చెప్పండి"

"మీరు చెప్పింది నిజమే అనుకోండి ...కాని" అన్నాడు అసంపూర్తిగా

"పరుంది ఆఫీసుకు త్వరగా వెళ్లాలి. ఆ డబ్బిస్తారా" అన్నాడు శంకరరావు

"ఆ విషయమే ఆలోచిస్తున్నాను. ఈ మధ్య ఈ వీధిలోవున్న బాస్ ఓవర్సా అంతా కలిసి ఒక ఎసోసియేషన్ ఏర్పచ్చుకున్నాము. దానికి నేను కార్యదర్శిగా వుంటున్నాను. అడ్వాన్సుగా యిచ్చిన అద్దె ప్రవేశించినా ప్రవేశించకపోయినా తిరిగి ఇవ్వకూడదని తీర్మానించుకున్నాము. ఇప్పుడు మీరు అడ్వాన్సుగా యిచ్చిన డబ్బు యివ్వమంటుండిరి. ఇస్తే తిక్కిన సభ్యులు అందరూ నన్ను ఈ బజార్లోనే వుండనీయరాయె ఏమి చేయడమా అని ఆలోచిస్తున్నా"

"ఏమిటండోయి? కొత్తగావుందే ఈ ఎసోసియేషన్ ఒక్క అద్దెలను గురించే ఏర్పడ్డదా లేక అద్దెలవారి కష్టసుఖాలను గురించి విచారించడానికి కూడా ఏర్పడ్డదా?" అన్నాడు వెటకారంగా.

"అన్ని విషయాలకూ"

"పోనీ! నేను మీదిగ్గరనుంచి అడ్వాన్సుగా యిచ్చిన సొమ్ము తీసుకున్నట్లు వెల్లడి చెయ్యవని హామీ యిస్తారెండి."

"ఎందుకొచ్చిందంతా చెప్పండి ఒకవేళ ఎక్కడన్నా మీరు నోరు జారేరంటే నేనెక్కడనుంచి యిల్లు ఫ్రీక్కవాల్సి వస్తుంది కాబట్టి అయిపోయిందేదో అయిపోయింది ఈ సంగతి వదిలెయ్యండి. మీబోటి గొప్పవారికి ఈ డబ్బు ఒక లెక్కా ఏమంటారు?"

"ఎంత లక్షాధికారైనా డబ్బెవరూ వాకిలుకోరు. అవసరంగా నూట యాభై పోగొట్టుకోడానికి నేనేమి లక్షాధికారిని గాదు. నా డబ్బు నాకిస్తే మర్యాదగా వుంటుంది. అంతేగాని డబ్బుతీసుకొనే టప్పుడు తియ్యగా మాటలుచెప్పి చేతులో పడేసుకుని తిరిగి యివ్వాలన్నప్పుడు నాకు తెలియదూడ మేమా పెద్దమనిషితరహా. లోకంలోలేని నియమాలు తీసుకొచ్చి డబ్బివ్వనంటారేమిట"

"మీరేమన్నా అనుకోండి. ఈవిషయంలో నేనేమీ చేయలేను"అన్నాడు తల యింకోవైపు తిప్పి.

"ఆ మాట అడ్డచేతిలోపడ నేయించుకున్నప్పుడే చెబితే" అన్నాడు వెటకారంగా.

రాఘవరావు మౌనం వహించాడు. ఏమిచేయడానికి తోచక శంకరరావు నుండివాడు రాజుకంటె బలవంతుడు, ఏమిచేయగలడు అని ఆలోచనలో పడ్డాడు.

"సరి, అభాగం భాగీదేనే తాళ మేసి యివ్వండి. ఎట్లాగొట్లా మా ఆవిడను ఒప్పిస్తాను. అంతేగాని నేను డబ్బు పోగొట్టుకోలేను."

"అలాఅన్నాను బాగుంది. ఇప్పుడు వాకింతో సంతోషంగా వుంది. మనిద్దరుమధ్య సమస్య తీరిపోయింది అన్నట్లుఎప్పుడు ప్రవేశిస్తారయిట్లో."

"సాయంత్రం కొంతసామాను పంపిస్తాను. మిగిలిన సామానుతో రేపు సాయంత్రం మేము ప్రవేశిస్తాం" అన్నాడు శంకరరావు.

రాఘవరావుగారు సంతోషంతో లోపలకు వెళ్ళి అల్పాహారాన్ని తీసుకున్న భాగం కాఫీవేసి తాళం మేసి తాళం శంకర్రావుకిచ్చాడు.

ఆ సాయంత్రం రాఘవరావుగారింటి ముందు సామాను బండి ఆగింది. శంకరరావుగారి ఆఫీసు ఫ్యూస్ సామానును ఒక్కొక్కటే అద్దె భాగంలోపెట్టేడు. రాఘవరావుగారు చుట్ట కాలుస్తూ ఏమేమి సామానొస్తో దోఅనిపరీక్షచేయసాగేడు. అంతవరకు వచ్చిన సామాను పాత గోనెసంచులు, చీపురు కట్టలు, పాత తాటాకుల బుట్టలు, పాతపెట్టెలు సీసాలు. వీటివన్నింటిని లోపల పెట్టి తాళం వేసుకుని ఆఫీసు ఫ్యూసు వెళ్ళిపోయాడు. పెద్ద పెద్ద సామానంతా రేపువస్తుందిగామాలుల్ని అనుకున్నాడు రాఘవరావుగారు.

ఆ మరునాడు శంకరరావుగారి కుటుంబం యింట్లో ప్రవేశిస్తారని, ఇతర సామానంతా మంచిగానే వస్తుందని అనుకున్నారు. వారిమూడు తమ గొప్పవాడుగా కనబడాలనే అభిప్రాయంతో పిల్లలందరికి మంచిబట్ట వేయించాడు. రాఘవరావుగారి భార్య పార్వతమ్మగారు పండుగలకు ఉపయోగించే తెల్ల వాయిల్ చీర కట్టుకొంది.

ఇంటల్లపొది సాయంత్రం హారి రాక కోసం ఎదురు చూచారు. కానివారను కున్నట్లు శంకరరావుగారి యింటివద్ద సామానుగాని, మరొక్క పురుషుడూడా రాలేదు. ఆమరునాడు, మూడవనాడు రాలేదు. వారంరోజులు చూచిన పిదప రాఘవరావుగారికి అనుమానమేసి అసలు విషయం కనుక్కొద్దామని శంకరరావు దగ్గరకు వెళ్ళేసు తను ఇంకో యిల్లు చూచుకున్నానని ఈ యిల్లును త్వరలో ఖాళీ చేస్తానని సమాధాన మిచ్చాడు. రాఘవరావుగారు విచార గ్రస్తమైన ముఖంతో యింటికొచ్చాడు.

శంకరరావు చెప్పిన మాట ప్రకారం ఖాళీ చెయ్యలేదు. నెలరోజులు గడిచింది. రెండో నెల - మూడో నెల కూడా గడచింది. ఇల్లు ఖాళీచెయ్యమని రాఘవరావుగారు అడిగినప్పు డల్లా "అదుగో ఖాళీచేస్తాను" అని చెబుతాడే గాని క్రియ జరపడంలేదు.

నాలుగో నెల ప్రవేశించింది; కాని శేషతాళం శేషాట్లుగానే వుంది. ఇంత కాలంనుండి అద్దెవాటాలో మనుష్య సంచారమే లేకపోవడంవల్ల ఎలుకలు, పందికొక్కులు, తేళ్ళు ఆవాటాలో స్థిరనివాసం లేర్పచ్చుకుని నిర్భయంగా కాపురాలు చేస్తున్నాయి. వీటివల్ల రాఘవరావుగారి కుటుంబానికి చాలా పుపద్రవంగావుంది. ఏ తూములోనుంచి

(మిగతా 6 వ పేజీలో)

ఆగ్నేయ ఆసియా మార్కెట్లలో పోటీకి బడా పెట్టుబడిదారుల సన్నాహాలు

బట్టలు, నూలు ధరల కంట్రోలు తొలగింపులోగల అంతరార్థం

ప్రజలకు బట్ట అందించలేని నెహ్రూప్రభుత్వపు నిజస్వరూపం

ప్రజలు తమకు అవసరమైనంత బట్ట కొనలేక పోవడంచేత ఏర్పడిన నిల్వలను పంచవర్ష ప్రణాళిక పురోభివృద్ధికి చిహ్నంగా నిర్వచించుతూ, "అంచనాకు మించి నిల్వలు న్నాయి గనుక" బట్టలు, నూలు ధరలపై కంట్రోలు తొలగించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం ప్రజలకు బట్టను అందుబాటులోనికి తీసుకొనివచ్చే నిర్ణయమా? లేక భారత పెట్టుబడిదారులు తమ లాభాల రక్షణకు అనుసరించే ప్రజా వ్యతిరేక పద్ధతులకు అనుగుణ్యమైన నిర్ణయమా? ప్రభుత్వ నిర్ణయంలో గల అంతరార్థ మేమిటి? అనే విషయాలను ఈ వ్యాసం వివరించుతుంది.

దేశంలో నూలు, గుడ్డల ధరలు పంచవర్షప్రణాళిక పురోభివృద్ధికి చిహ్నంగా నిర్వచించుతూ, "అంచనాకు మించి నిల్వలు న్నాయి గనుక" బట్టలు, నూలు ధరలపై కంట్రోలు తొలగించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం ప్రజలకు బట్టను అందుబాటులోనికి తీసుకొనివచ్చే నిర్ణయమా? లేక భారత పెట్టుబడిదారులు తమ లాభాల రక్షణకు అనుసరించే ప్రజా వ్యతిరేక పద్ధతులకు అనుగుణ్యమైన నిర్ణయమా? ప్రభుత్వ నిర్ణయంలో గల అంతరార్థ మేమిటి? అనే విషయాలను ఈ వ్యాసం వివరించుతుంది.

ధేశంలో నూలు, గుడ్డల ధరలు పంపిణీలమీద మిగిలిఉన్న యావత్తు కంట్రోళ్ళను జులై 10 వ తేదీన భారతప్రభుత్వం తొలగించింది.

"ప్రస్తుతం గుడ్డలఉత్పత్తి సగటున నెలకు 49 కోట్ల గజాల చొప్పున ఉంటున్నది. 1955 56 నాటికి ప్లానింగ్ కమిషన్ పెట్టుకున్న లక్ష్యాన్ని కూడా ఇది మించిపోయింది. నూలుఉత్పత్తిలో కూడా ఇటీవల పరిస్థితి చాల సంతృప్తికరంగా ఉంది... కాబట్టి ఈ పరిస్థితిలో కంట్రోళ్ళు అవసరమనితోచి భారతప్రభుత్వం వాటిని తొలగిస్తున్నది" అని తన ప్రకటనలో ప్రభుత్వం వివరించింది.

బొంబాయి, అహమ్మదాబాద్ మొదలైన ప్రధాన పరిశ్రమ కేంద్రాల్లో బట్టలమిల్లు యజమానులు ప్రభుత్వ కంట్రోలుకు తమ హర్షాతిరేకాలు వెల్లడించారు.

కంట్రోళ్ళు ప్రవేశపెట్టినా తొలగించినా ప్రజల యొక్క ప్రయోజనాలను ఏ ప్రభుత్వమైనా, మొట్టమొదట దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. దేశంలోని ప్రజలందరికి కావలసిన కనీస సరుబట్ట, ప్రజల కందుబాటులో ఉన్న ధరలకు అందించటం తన మొదటిబాధ్యతగా ఏప్రభుత్వమైనా తీసుకోవలసి ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయం ఈ దృష్టితో చేసి దాలేదా అన్నదే నేటి సమస్య.

ప్రపంచపు బట్ట ఉత్పత్తిలో భారతదేశం మూడవస్థానం ఆక్రమిస్తోంది. అంతేకాక భారతి పరిశ్రమలన్నింటిలోకి ప్రధాన స్థాన మాక్రమించేది బట్టల పరిశ్రమే. భారతదేశంలో 1952 నాటికి 103 నూలు మిల్లులు 275 బట్టల మిల్లులు ఏటా 459 కోట్ల గజాలబట్ట, 144 కోట్ల పౌనుల నూలు ఉత్పత్తి చేస్తున్నాయి.

1955 నాటికి 164 కోట్లపౌనుల నూలు, 477 కోట్ల గజాల బట్ట ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వ అంచనా. భారతదేశంలో బట్టలు, నూలు ఉత్పత్తి ఇటీవలఅభివృద్ధి చెందినమాట వాస్తవం.

పంచవర్ష ప్రణాళిక ప్రకారం

భారతదేశంలో బట్టలు, నూలు ఉత్పత్తి పెరుగుదల

	1948	49	50	51	52	53 (3 నెలలు)
బట్టలు (కోట్ల గజాలు)	431.90	390.50	366.5	407.6	459.8	119.90
నూలు (కోట్ల పౌన్లు)	144 70	136 0	117.5	130.4	144.9	36.30

అయితే ఈ పెరుగుదల సరుపడించి బట్ట వినిమయం పెరిగిందా? పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి పెరుగుటే కాక వినిమయంకూడా పెరగవలసి ఉంది.

ప్రజలకు బట్ట అందుబాటులో లేదు

యుద్ధానికిపూర్వం బ్రిటిష్ ప్రభుత్వ హయాములో భారతదేశంలో తలఒకటికి 16½ గజాల బట్ట లభ్యమైతే స్వతంత్ర భారత ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రకారం 1956 నాటికి తలఒక్కంటికి లభ్యమయ్యేది 16 గజాలు మాత్రమే. పోనీ బట్టలు ఉత్పత్తి పెరుగుదల కనుగుణ్యంగా ఇది ఎంతవరకు పెరుగుతోందని మాస్తే రాను రాను ప్రజలకు బట్ట లభించటం లేదని స్పష్టమవుతోంది 1939 లో 16 గజాలు బట్ట 1951 నాటికి 9¼ గజాలకు పడిపోయింది.

	గజాలు
1939 - 40	16 6
1945 - 46	14 0
19.9 - 50	12.0
1950 - 51	9 .7
1951 - 52	12.5

(ప్లానింగ్ కమీషన్, పారిశ్రామిక అభివృద్ధి(ప్రణాళిక 1951-56 పేజీ-109)

నూలు ఉత్పత్తి ఏటేటా పెరిగిందిగాని చేనేత పారిశ్రామికులకు నూలు లభ్యం కాకపోవటంవలన చేనేత బట్ట ఉత్పత్తి క్రమంగా పడిపోయింది.

(కోట్ల గజాలు)

1939-40	182
1940-41	165
1941-42	160
1942-43	150
1943-44	160
1944-45	150
1945-46	137
1946-47	135
1947-48	128
1948-49	117
1949-50	114
1950-51	75

అయినప్పటికి చేనేత బట్ట నిడుదల లేకుండా మార్కెటులో పడి ఉంది. చేనేత పారిశ్రామికులు చావుబతుకుల మధ్య ఆల్లాడుతున్నారు కోట్ల గజాల మిల్లుబట్ట కూడా మార్కెటులో ఉంది. దాని తలఒక్కంటికి 1951 లో జరిగిన వినిమయం 9¼ గజాలు మాత్రమే.

ఉత్పత్తి, వినిమయాల మధ్య ఏర్పడిన ఈ వైషమ్యమే బట్టల పరిశ్రమలో జాటు సేసు భారత దేశంలోని పరిశ్రమలన్నిటిలో ఏర్పడిన సంక్షోభానికి గల మూల కారణం.

ప్రజలకు బట్టకొనుక్కొనే అవసరమూ ఉంది. మార్కెట్‌లో బట్ట ఉండనూ ఉన్నది. కాని సరకు విడుదలకాదు. ప్రజలు కొనలేరు. సరకు నిల్వపడిపోతుంది.

పరకాల పట్టాభిరామారావు

1956 లో ఉత్పత్తి కావలసినంత బట్ట 1952-53 లోనే ఉత్పత్తి అయిపోయిందని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవటంలోగల బండారంఇదే! ఈ నిల్వలు ప్రజల అవసరాలు తీరిపోగా మిగిలిన నిల్వలు కాదు, ప్రజలు కొనలేక పోవటంవలన మిగిలిన కృత్రిమ నిల్వలు!

ఈ నిల్వలు పంచవర్ష ప్రణాళిక పురోభివృద్ధికి ఫలితమే గనుక అయితే, ఉత్పత్తితో బాటు 1952 - 53 నాటికే 16 గజాలుబట్ట ఒక్కొక్కరుకొనుక్కునగల్గిఉండాలి. కాని వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది.

ధరలు తగ్గించబడలేదు

కృత్రిమంగా ఏర్పడిన ఈ నిల్వలను ప్రజలకు అందుబాటైన ధరలకు తెచ్చి విడుదలచేసి, ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చిఉండాల్సింది. ప్రజలకొనుగోలుశక్తిపెంచాల్సిన ఇదొక్కటే పరిశ్రమల పురోభివృద్ధికి, ప్రజల పురోభివృద్ధికిమార్గం

కాని భారత బడాపెట్టుబడిదారులు యుద్ధకాలంలో ఆర్జించిన లాభాలను ఆ స్థాయిని వదులుకోవడానికి తయారు కాలేదు. ధరలు తగ్గించలేదు. ఫలితం సరుకుల నిల్వలు - కార్మికుల తొలగింపు, రేషనలైజేషన్ పారిశ్రామిక సంక్షోభం మొదలైనవి.

ఈనిరుద్యోగసమస్యఉండిపోటుపడటానికి విదేశీమార్కెట్లకు ఎగుమతిచేయడం ఒక్కటే మిగిలిన మార్గంగా భారత బడా పెట్టుబడిదారులు తలిచారు. దేశంలోని ప్రజల అవసరాలు తీరిన తర్వాత బట్ట ఎగుమతి చేయటం న్యాయమే. కాని భారత ప్రజలు ఒక ప్రక్కన బట్టకోసం అలమటియగుంటే బడా పెట్టుబడిదారులు విదేశీ మార్కెట్లకు విపరీతంగా ఎగుమతి చేయుచున్నారు.

విదేశాలకు బట్టలు, నూలు ఎగుమతులు

	నూలు (కోట్లపౌనులు)	బట్టలు (కోట్లగజాలు)
1948-49	0 70	34 10
1949-50	6 50	70 10
1950-51	7 40	121 00
1951-52	0 80	38-0
1952-53	1 70	51 .0

("జర్నల్ - ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ట్రేడ్ కేంద్ర ప్రభుత్వ ప్రకటన, జూన్ 1953)

(మిగతా 6 వ పేజీలో)

నాటక రంగాభివృద్ధికి ప్రభుత్వ కనీస బాధ్యతలు

విద్యా సంస్థలలో కోర్సులు: కళా సంస్థలకు సబ్సిడీలు

సత్వరమే ప్రారంభించాలని భారత ప్రజా నాట్యమండలి ఆందోళన

భారతదేశంలోని నాటక కళాభిమానులు, కార్యకర్తలు అనేక సంవత్సరాలనుండి కోరుతూ వస్తున్న వాంఛలను, ఇటీవల బొంబాయిలో జరిగిన అఖిలభారత ప్రజానాట్యమండలి సమావేశం, విపులంగా చర్చించి, నాటక రంగ కార్యకర్తల చిరకాల వాంఛలను రూపొందించి నాటిని ప్రభుత్వం ఆమోదించవలెనని, ఈ సక్రమ కోర్కెలను, ప్రభుత్వం ఆమోదించేవరకు ఆందోళన కావించవలెనని దేశంలోగల భారత ప్రజానాట్యమండలి వివిధ శాఖలను, కేంద్రసంస్థ కోరుతున్నది.

ప్రస్తుతం మనదేశ నాటక రంగాభివృద్ధికి కృషిచేస్తున్న కార్యకర్తల, కళాకారుల ఆర్థిక పరిస్థితులు బాగులేవు; వారి ఆర్థిక జీవితపరిస్థితులను పరిశీలించి తగునిధంగా ప్రభుత్వం సహాయం చేసేందుకై, అనధికారులతో గూడిన ఒక విచారణకమిటీని నియమించడమంతో అవసరం రచయితల, కళాకారుల, కార్యకర్తల జీవితస్థాయి అభివృద్ధిపరచేందుకై ప్రభుత్వం సత్వరమే చిత్త చర్యలను తీసుకోవాలి. భారత ప్రజానాట్యమండలిలో ప్రభుత్వ ఉద్యోగులు చేరరాదనే ఆంక్షను ప్రభుత్వం ఉపసంహరించుకొని, ఆల్ ఇండియా రేడియోలో ప్రజానాట్యమండలి సభ్యులకు ప్రవేశమియ్యాలి.

కళాకారుల కనీస వాంఛలు

1. థియేటర్ ఆర్టిస్టులపై ప్రదర్శన పన్నులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

2. ప్రదర్శనకుముందుగనే సెన్సార్ చేసేపద్ధతి, పాటలను, నాటకాలను పోలీసులు ప్రదర్శన యోగ్యమైనవో, కావో నిర్ణయించే సెన్సార్ పద్ధతి వెంటనే ఉపసంహరింపబడాలి.

3 పురాణాలక సంఘాలు తదితర "సెటర్టు బాడీస్" నగరాలలో నాటక మందిరాలను నిర్మించాలి.

4. ప్రజా నాట్యమండలి కళాకారులపై ప్రస్తుతం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమాలలో మానుతున్న నిషేధాలు, పక్షపాత వైఖరి ఇకముందు అనుసరింపబడరూడదు. ఇట్టి పక్షపాతవైఖరి, విశిష్టత ఇతర కళాకారులు అనుసరింపబడిన మాట నిజం.

5. ఒక దేశంనుండి, ఇంకొక దేశానికి వెళ్ళినప్పుడే కళాకారుల ప్రయాణాలపై ఎట్టి నిషేధాలను ప్రభుత్వం కావించరాదు; వాటినాటంక పరచరాదు.

6. విదేశీయప్రదర్శనలపైనిర్బంధ ప్రదర్శనలపై ప్రభుత్వం నిష్పక్షపాతవైఖరినిప్రదర్శిస్తూ, కాముకచేష్టల తుచ్ఛశృంగారజనక హేతువులైన, దోపిడీలు, హత్యలే ప్రధానంగా గల అవినీతికర అసభ్య చలన చిత్రప్రదర్శనాలను నిషేధించాలి.

7. పబ్లిక్ నాటకశాలలు, సినిమా హాలులుగా మార్చబడకుండా తగు చర్యలు తీసుకుంటూ, థియేటర్ సంస్థలకు తగు విశాలాలను, భారీప్రభుత్వం మంజూరు చేయాలి.

8 విశ్వవిద్యాలయాలలోను, తదితర విద్యాసంస్థలలోను, నాటక సంగీత కళలలో ప్రవీణతను సంపాదించుకుని, గరు వసరులను కల్పిస్తూ పట్టభద్రులు కాబోయే వారికి శిక్షణ తరగతులను పట్టభద్రులకు ఆచార్యశిక్షణాన్ని నేర్పాలి.

9 డ్రామా ఎడాడమీలను, డిగ్రీ, డిప్లమో కోర్సులను నెలకొల్పవలసినదిగా దేశంలోగల అన్ని విశ్వవిద్యాలయాలను భారతప్రభుత్వంఆదేశించాలి.

10. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెటు నుండి 20% ధనాన్ని, విద్యకు సంస్కృతికి కేటాయించాలి. ఆ ధనాన్ని జాగ్రత్తగా వినియోగపడేటట్లు సక్రమమైన విద్యా, సాంస్కృతిక సంస్థలకే ప్రాతినిధ్య మీయాలి.

కావలెను

ప్రెసిడెంటు (బాలచంద్ర) ఫీమా కంపెనీ లిమిటెడ్, బ్రాంచి ఆఫీసు ; విశాఖపట్టణమునకు మిక్కిలి అనుభవముగల ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు, ఆర్గనై